

నిర్మాణంలోనున్న ఎం. ఆర్. ఏ. వారి

రెండు మహత్తర కళాఖండాలు

కుమారి మల్లి (తెలుగు) ★ మల్లితై (తమిళం)

Navajeevana Press, 13, Waltax Road, Madras-3.




Distributors:— **CHAMRIA TALKIE DISTRIBUTORS,**
**20, Vepery High Road, P. T., MADRAS.**

# లవకుశ

## — కథాసంగ్రహము —

శ్రీరాముడు రావణసంహార మొనర్చి అయోధ్యాపురము జేరి మహావైభవముతో పట్టాభిషిక్తుడయ్యెను. కొంతకాలమైన పిదప సీతాదేవి గర్భమును దాల్చెను. ఒకనాడు శ్రీరాముడు సీతాదేవియు నొక చిత్రకారునిచే వ్రాయబడిన రామాయణచిత్రములను చూచుచుండ సీతాదేవికి మరల ఋష్యాశ్రమములకు బోయి మునిపత్నులను సందర్శించి రావలయునని కోరిక జనించెను. సీతాదేవి శ్రీరామునకు తన కోర్కెను దెలుప నొట్టకేలకు శ్రీరాముడామె కోర్కెను దీర్చుట కంగీకరించెను.

రావణసంహారానంతరమున హతశేషులగు శూర్పణఖయును, కరాళుడును మాయోపాయముచేత నెట్లయినను సీతారాములపై పగసాధింపవలయునని అయోధ్యను జేరిరి. వారు అయోధ్యలో చాకలివేషములను ధరించి తమ కార్యము నెరవేర్చుకొనుటకు సమయమునకై వేచియుండిరి. ఒకనాడు శ్రీరాముని గూఢచారియగు భద్రుడు శ్రీరాముని రాజ్యపరిపాలనావిధానమునుగూర్చి ప్రజాభిప్రాయమును గనుగొను కార్యముపై చాకలిగూడెమువైపునకు వచ్చెను. ఆ సమయముననే చాకలివేషధారులగు శూర్పణఖాకరాళులు తమలోతాము తగవులాడుకొనుచుండిరి. భద్రుడు చాటునుండి వృత్తాంతమంతయును వినుచుండెను. చాకలి తన భార్యనుసందేహించి యిల్లు వెడలగొట్టుచుండగా యిరుగుపొరుగువారు తగవు దీర్చుటకు రాగా వారితో నా చాకలి "నేనేమి శ్రీరాముడనా పగవానియింట సంవత్సరముపడియున్న భార్యను పరిగ్రహించుట"కని నిందావాక్యములనెను. భద్రుడు తన ధర్మమననుసరించి యా వృత్తాంతమును వెంటనే శ్రీరామునకు నివేదించెను. శ్రీరాముడు హృదయభేదనమగు నా సమాచారమును విని ఆందోళితమానసుడై, అపయశము గల సీత అయోధ్యలోనుండుట సూర్యవంశపు కీర్తికి కళంకమని సీతాదేవిని, ఋష్యాశ్రమములను జూపించుమిషతో గొనిపోయి వాల్మీకాశ్రమముదాపున విడచి రమ్మని లక్ష్మణుని కాజ్ఞాపించెను. లక్ష్మణుడు సహోదరుని యాజ్ఞానుసారముగ సీతాదేవిని వాల్మీకాశ్రమముచెంత విడచివచ్చెను. సీతాదేవి రామునికి తనయందు గలిగిన నిరాదరణమునకు వగచి కళంకముతో బ్రతుకుటకన్న మరణించుటయే



మేలని గంగానదిలోబడి ప్రాణములను బాయుటకు సిద్ధముగనుండ, వాల్మీకి యామె యిడుములను దివ్యదృష్టివలనగాంచి యామెను రక్షించి యాదరించి తన యాశ్రమమునకు దీసుకొనిపోయెను. అచ్చట సీతాదేవి లవకుశులు అను యిరువురు చక్కని కుమారులను గనెను. వాల్మీకి మహర్షి యాబాలురకు సమస్తవిద్యలను నేర్పించి పెద్దవారిని జేసెను. వాల్మీకి మహర్షి వారికి విలువిద్యగూడ స్వంతముగా నేర్పి తాను రచించిన రామాయణముగూడ కంఠోపాఠముగ జేయించెను. సీతాదేవి తన కుమారుల ముద్దుపలుకులను వారి రామాయణ గానమును ఆలకించుచు నిరంతర శ్రీరామధ్యానముతో కాలము గడుపుచుండెను. ఈ విధముగ లవకుశులకు పది యేండ్ల ప్రాయము వచ్చెను. అయోధ్యలో శ్రీరాముడు సీతావియోగమున పరితపించుచు నిరంతరము సీతాధ్యానతత్పరుడై కాలము గడుపుచుండెను. ఒకనాడు వశిష్ఠమహర్షి శ్రీరాముని జూడవచ్చి, రావణసంహారపాతకమును బాపుకొనుటకును సీతావియోగమును మరచుటకును, అశ్వమేధయాగమును గావింపుమని శ్రీరామునికి దెలిపెను. శ్రీరాముడు వశిష్టుని యానతిప్రకారము అశ్వమేధయాగము ప్రారంబించెను. భార్యలేనివా రీయజ్ఞమును చేయరాదు. కనుక ఏకపత్నీవ్రతుడు శ్రీరాముడు సీతాదేవియొక్క బంగారు ప్రతిమను ప్రక్కనుంచుకొని యాగమును ప్రారంభించెను. యజ్ఞాశ్వము విడువబడెను. అశ్వరక్షకుడుగా శతృఘ్నుడు పంపబడెను.

వాల్మీకియాశ్రమమున సీతాదేవి తన ముద్దుతనయుల ముచ్చటలను గాంచుచు కాలము గడుపుచుండెను. ఒకనాడు సీతాదేవి తల్లియగు ధరిత్రి యామెకు ప్రత్యక్షమై. శ్రీరాముడామెను పెట్టుచున్న కష్టములను జూచి తాను సహింపలేకున్నాననియు, అందుచే శ్రీరాముని వదలి తిరిగి సీతాదేవి భూగర్భమున ప్రవేశింపవలెననియును కోరెను. కాని సీతాదేవి కడసారి తన నాథుని దర్శించినగాని యీ ప్రపంచమును వదలజాలనని పలికెను. అంత భూదేవి తాను కోరినప్పుడే వచ్చి యామెను తీసుకొని పోయెదనని వచించి యంతర్ధానమయ్యెను.

— మిగతా కథ తెరపై చూడుడు —

# లవ-కుశ

## పాటలు - పద్యములు

వసి— సీ॥ ఎన్ని దోషములున్న నెంచక యించుక, గుణమున్న మెచ్చి చేకొందువనుచు
పాటించి పలికిన పలుకు బ్రహ్మవరంబు, గా ప్రతిష్ఠకు దెచ్చు ఘనుడవనుచు
హీనుడైన సమాశ్రయించిన దమ్ముని, జూచిన చందాన జూతువనుచు
గొలచినవారినిగూర్మి నాచంద్రార్కముగ సౌఖ్యము లొసంగి బ్రోతువనుచు
ఆ॥ బరులు స్వజనులనక ప్రజల నందఱగన్న, ప్రజల లీల బ్రోచు ప్రభుడవనుచు
నీ గుణంబులెంచు నిఖిలలోకంబులు, రమ్య గుణసముద్ర రామభద్ర
శ్రీరా— సీ॥ రఘురాజు నాదిగా రాజులౌ మమ్ముల, వరప్రేమ గూర్చినో భవ్యులార
ఏ కొరంతయు లేక నే పాపమును లేక, ఘనరీతి వర్తించు ననఘులార
వనముల కేగ నేగ వనటచే నావెంట, చనుదెంచినట్టి మా సదయులార
మీ యనుగ్రహముచే నీ యయోధ్య సుఖమ్ము, మీరచేరగ గంటి ధీరులార
తే॥గీ॥ మిమ్ము వంచించి మత్తీవ్ర కష్టమ్ము నీడ, పోయితిని నన్ను మన్నించి బ్రోవుడయ్య
భూరియశులార సద్గుణాధారులార - ధీరవరులార సాకేతపౌరులార॥

పాట

అందరు— జై జై శ్రీరామచంద్ర రఘుకులసాంద్రా, జనకాత్మజపతి జగదోద్ధారా
మునిజనధామ సురుచిరసుధామా దానవభీమా జగదభిరామా
తారకరామా దశరథరామా, పురజనుల్ అరమరకల్ నిరతము
కరుణను వేగనదగున్ మమున్॥ జై జై॥

చాకలివాడు— పాట

ఏటోలె యీ మురిపింత చందమామలాటి చక్కని మొగము
నా కాసిదిప్పి మురియరాదా, సరసముగా మురియరాదా
సరసముగా మురియరాదా ఏటోలె॥
పయ్యాటకొంగుబట్టి సయ్యాటలాడకుండా కయ్యాములాడదగునా॥ఏటోలె॥

రాముడు, సీత— పాట

సీత— ముదమాయెగా నాథా, పదయాంతరంగ నీసరసన్ మెలంగగన్
నాథా నవనీకనులకింపౌ వనిన్.
రాముడు— వనచిత్రములన్ గనగా, ఘనమౌ ప్రమోదంబౌ
సురసాలములా గనుమా సఖియా వర కీర శుక పరిభాషణముల్
హృదయానురాగంబౌగాదె, ముదమాయెగా మదికిన్॥



చాకలివాడు, యీరిగాడు— పాట

చాకలివాడు— ఎల్లెల్లెనంజా నీవోటము నాకెరిక నేదా బెంజాలి సంజా
నూరిగాడు నీకాశి సూచినసూపు నీ కొల్లు పుల
కరింపులతో యెతించెకెపు నీసైగలు నేసూడలేడే ఆ తోటవెపు॥
యీరి— ఆపాటి సూపులకే వోపకపోతే, నీ చేపాటీ కర్రకితా వోపగలదట్రా॥
చాకలి— మాపిటికి నాకాడ మరిపాసగదోలె, మాయచేసుమా సూసుకోయె
నీమాటంటె మరిపాసగదోలె, తలుసుకుంటెచాలు తరుగుకుపోతున్నాది
మనసు తెగుసుకుపోతున్నాది ॥మాయ॥
లచ్చి— యీపాటి సూపులకే వోపలేకపోతే
నువ్వేపాటి మొగుడువిరో రెంకయ్యబాబూ
నీ తాపులెట్లు తింటివిరో రెంకయ్యబాబూ
చాకలి— నీ పసుచుదనపు పసుపులకీ, గడుసుదనపు రాంకిటికీ
మిడిమేలపు మాటలకీ, మించిపోయె నా మనసూ ॥మాయ॥
యీరి— తప్పా భమించమంటె వప్పుకుంటున్నావు
నిన్నిడిచి తానుండగలదా మావ దాన్నిడిచి నువ్వుండగలవా
దాన్నిడిచి నువ్వూ నిన్నిడిచి తానూ
ఎప్పుడైనా వున్నారా మాపిటికి నీ మనసు
మారిపోతుందేమో మాటమణిగిందంటే
మారిపోతాది మనసు మారిపోతాది మనసు దాన్నిడిచి॥
చాకలి— నువ్వొద్దె నాకింక తుంటరిగుంట, నిన్నొదిలేసి పోతాదె నాకీ తంటా
నీయమ్మలాటిదొస్తాదె యింకొకగుంట, నువ్వు నూరిగాడికేయెల్లె
నుప్పనాతిగుంట దొమ్మరిసంజా

పాట

లక్ష్మి— ప్రభో ధర్మమా శ్రీరామా సుగుణశీలయే రామా
సతిన్ సాధ్వి నీవిధి కానన్ బనుపన్యాయమా రామా
పరాదేవిరూపమే యనగన్ ధరాభారమునా బాపుటకే
యవతరించెగా శ్రీరామా జగతిజననియే రామా
విమలచరితయే రామా ॥ప్రభో॥
సీత— ఆహా యేమి నాభాగ్యము స్వామి కరుణించెన్ నేటికి నా జన్మ తరియించెన్
మునిపత్నుల సంసేవన దొరకెన్ నామనమున కానందము గలిగెన్
గారవమున నా కోరిక దీర్చెన్ సరసవచనముల సన్నిధి జేర్చెన్॥

సీత—సీ॥ అరయ కౌసల్యాది యత్తలనడిగి నా, వందనంబుల నీవు పలుకుమన్న
భరతశత్రుఘ్నుల కరయ నాకడసారి, దీవనలను నీవు దెలుపుమన్న
మా రామచంద్రుతో మరణవేళను తన్ను, నడిగితినని నీవు నుడువుమన్న
ఇంకనైన నపకీర్తి యేమియు లేక తా, హాయిగ నిద్రింపు మనగదన్న
గీ॥ తన్ను దైవంబుగా నమ్మియున్న కాంత
కకట ప్రతిఫల మిదియె యెంచగదన్న
తనదు యుపకృతి మరువనెంచగదన్న
మహిని యీ జానకిని నింక మరువకన్న॥

లక్ష్మ—సీ॥ తొలిజామునను లేచి లలితభక్తిని జేయు, పరగ ప్రాతఃకాల వందనంబు
పనివేళ లక్ష్మణా! యనిబిల్వ నమ్రుడై, వాని నేజేయు సద్వందనంబు
వనిలోన ఫలములగొని తెచ్చి యర్పించి, పరదాస్యమున జేయు వందనంబు
మము నేలు రాజ్ఞియై మనుప్రభో బుత్రుని, భంగి నే సల్పెదు వందనంబు
గీ॥ ప్రణతిశతములు రాఘవపత్ని నీకు, అమితవందనములు జగదంబ నీకు
దివ్య సాష్టాంగములు రామదేవి నీకు, పెక్కుమ్రొక్కులు భూదేవిబిడ్డ నీకు॥

వాల్మీకి—సాహసమేల యీలీల జానకీ, వెతబడకే పతిసేవ భాగ్యమొందవు ॥సాహ॥
వినుతచరితమాతా బేలాతనంబేలా, సుగుణోపేత స్థిరమా విచారము ॥సా॥

వాల్మీకి—చ॥ అరమరయేల? నే నిలచు నాశ్రమదేశము నీది కాదే? నీ
కెఱబతికంబు లేక ఇక నిచ్చటనున్న తపస్వికాంతలం
దఱు నుచితోపచారము లొనర్పగలారు వివేకశాలినుల్
మఱతురె తెల్వి? దైవగతి మాన్పగ నెవ్వరికైన శక్యమే.

వాల్మీకి, సీత, శ్రవణుడు, లవకుశులు—పాట

వాల్మీకి—రఘుకులభూషణా రామా నీపదసేవనమే నాగతియనితలంతుగా ॥రామా॥
లవ, కుశులు—రామనామస్మరణామృతపానమే
తనివితీర మనసారగ్రోలి ధన్యుడనైతిగా ॥రామా॥
శ్రవణుడు—రామకథాసుధారసము గ్రోలగ, కామక్రోధములు సమయునుగా
కామిత ఫలదాతా ॥రామా॥
సీత—శ్యామసుందర శుభాంగు శుభగుణ, నిర్మలాంతరంగుని నిరవధిగ
నిరతము దలచెదగా ॥రామా॥
అందరు—రఘుకులభూషణా ॥రామా॥



లవుడు—పావన శుభచరితా మాతా. మదినీవనటుకు హేతువదేమే ॥పా॥
కాననసీమను గాసిలినావో, ఖేదమొందగా కారణమేమె ॥పా॥

పాట

లవ, కుశులు—రఘురామ చరితమును వినుమమ్మ యిక ॥రఘు॥
రాముని సీతారాముని దలచిన పాపము తొలగునుగా
లవుడు—ఖరదూషణాదులను ఖండించెనుగద
వాలిని కోలను గూలగ నేసెను రాముడు రాముడుగా ॥రఘు॥
కుశు—జనకాత్మజనుగూడి జగమెల్లన్ పరి
పాలనజేయు భవ్యుడు రాముడు నారద వంద్యుడుగా ॥రఘు॥
లవ, కుశులు—ధర రావణుని దునిమి. దయచెన్నారెను
రాముడు వేదా రాముడు గలిగిన మోక్షముగలుగుగా ॥రఘు॥

పాట

శ్రీరాముడు—రూపము మరువగనౌనా, జీవితంబెటో పావనచరితా
కాననసీమన్ గడుపవలసెగా, నీదు దివ్యరూపలీనమతినై
ప్రాణముల్ భరించియుంటినిగాని, నీవియోగమున్ నే సహింతునా
నీరజనేత్ర నిరుపమగాత్ర.

పాట

వశిష్ఠుడు—సూర్యాన్వయాబ్ధిసోమా సురనుత నామా
పరితాపమదేల వర భూమిపాలా
భూమిజకై బొగుల నేల విధి యిటుచేసెన్ ॥సూ॥
సీత—ఉ॥ ఎట్టులనున్నవాడో మనుజేశుడు రామవిభుండు అక్కటా
ఎట్టుల నెంచినాడో నను నేగతి నాయెడబాటునోర్చెనో
ఎట్టుల గర్భభారమును నీగెడునంచని పొక్కినాడో నా
కట్టడి దైవమెట్టు నను గాంచునో, నొంచునో, ప్రీతిబెంచునో

పాట

ధరిత్రి—నిరాదరమాయెనా నేటికి భూమిజకా యీ బాములు గలిగె ॥నిరా॥
రఘుకులేశా కరుణలేదా అనలపూతా యగుటలేదా ॥నిరా॥

పాట

వాల్మీకి—సత్యపాలనాఘన సాధుశీలుడే ముక్తినొసగి శబరిగావడే గనా
సార్వభౌముడా రాముడు, వారిధి బంధించెగా
సత్యధీరు శాంతరూపుడా రమేశుడేగా ॥సత్య॥

వాల్మీకి— సీ॥ రంగారు బంగారు చెంగావులు ధరించు, శృంగారవతి నారజీరెలూనె
భూజనంబులు మెచ్చు భోజనంబు లొసర్చు, కమలాక్షి కందమూలములునమలె
జంద్రకాంతవిశాల చంద్రశాలలనుండు, జవ్వని వని పర్ణశాల నుండె
మరులుతో శ్రీరాము నురపై బవళించు, బాలికామణి నొంటి బవ్వళించె.
తే. గన్ను సన్నల శుద్ధాంత కాంత లాచరించు సేవలు మెచ్చని కాంచనాంగి
ముగ్ధ మునియోగ కాంతాకృతోపచార, విధికి నెంచనసాధ్యంబు విధికి కలదె?

లవుడు— వీరాగ్రేసరు డశ్వమేధ హయము ముద్వేలంబుగా నంపె నా
శ్రీరాముండిటు రావణాంతకుడు రక్షింపన్ వడి న్వచ్చె నా
ధీరోత్తంను డనేక వాహినులతో శత్రుఘ్నుండు నీ ధారుణిన్
శూరుల్ గల్గిన ధైర్యలక్ష్మి హయ మాకు ప్రోధినన్ బట్టుడీ

శత్రుఘ్నుడు— పాట
యీరీతిగా బల్కిన మీ నాలుకలు
గోయన్ దగు నిపుడు ఛీ దూరముగా జనుడూ
మీ వాచాలత్వమును విడువుడు మీ వృథావాచాలతను విడువుడు
మనమున నెద్ది తలంచితిరో కడు వ్యర్థమా యీరీతిగా
కటకట యిటు కఠినపు వచనములన్ తగన్ బలుక నిమిషములోనన్
తటాలున నిపుడే చీల్చివైచెదన్ తగు దుర్భాషల ॥నీరీతి॥

సీత— పాట
ఏటకేగెనో నాసూనుఁడహా ॥యెట॥
అరయగ బాలనుగా నీ కుదటగలిగెగా నామది హా ॥యెట॥
బాలుం డతి సుకుమారుడుగా నా తాళగజాలడు తా నాకటికిన్ ॥యెట॥

ధరిత్రి— పాట
తగునె ఓ బాల యిటు మది వెతగొన ॥తగునె॥
ప్రబలశూరులగు పుత్రులు గలుగన్
సమరవిజయమును గొనియెద రబలా ॥తగునె॥
పావనిశూర కిటు భయపడనేలా
జయముగాంచి సుమోదమున రయమున రాడా ॥తగునె॥

కుశుడు— పాట
ఏమిది సహచరు లెదురు రారేలా ॥ఏమిది॥
ఆశ్రమమునుగన అచ్చెరువయ్యెగా



కడుముదమున గనుచుండెడి నా
మాతా కనపడదు భీతియొదవె ॥యేమిది॥

కుశుడు— ఉ॥ భానుడు గ్రుంకకుండ నరివర్గము జంపి మదీయ సోదరున్
నే నిటు దెచ్చువాఁడ నిది నిక్కము కానిచొ పుణ్యదూరులౌ
హీనులు, పంచపాపులును నేగెడు నారకవహ్ని జొచ్చెదన్
మానెద ప్రాణముల్ పనుపుమా నీ పదసాక్షి యమ్మరో.

పాట

కుశుడు— కడుంగడు పొగరు తలకెక్కెనా ఛీ దుష్టుడా
ఖలుడా ఖలుడా తులువా
చెడన్ దలచి కుసుమకోమలాంగుని బుడుత నిటుల
పైకొని కఠినముగను కొని చనియెదుగా ॥కడుం॥
బాలునిపైని ధీరుడవగుచు న్యాయమరయలేక యింత
క్రూరిపుపని సలిపితివో ఓరీ క్రూరమానసా
దురాత్మ చూడు నా ప్రతాపమింకా భూపతుల కళంకా ॥ఛీ॥

లవ కుశులు— పాట
కుశుడు— ధరణిని మన కిక ధన్యతకలిగెన్, గురువర్యుల దయగా
ధీరుని రాముని శూరత మెరయు దురమునదాకగ తరుణము దొరకెన్.

లవ, కుశ— తురగము విడువనుగా ॥ధరణిని॥

లక్ష్మణుడు, లవ, కుశులు—
లక్ష్మ— సీ॥ తాటకి మర్దించి తపసియాగముగాచె, శ్రీరాము నెరుగరే శిశువులార?
లవ— ఆడుదానివిజంపినట్టి మీరాముని నెరుఁగమే యతఁడో [illegible] వీరుడౌఁనె?
లక్ష్మణ— వాలిని నొకకోల గూలనేసిన రాముబలమును దెలియరో బాలులార?
కుశ— చెట్టుచాటున డాగి చేరికోతినిజంపు, ధీరుని మీరాముఁ దెలియలేమె?
లక్ష్మణ— మాయామృగంబైన మారీచునటుజంపె వరరాము నెరుగరో బాలలార?
లవ— చేసిన బరువెత్తు జింకపిల్లను జంపు, శ్రీరాము నీవింత చెప్పనగు?
లక్ష్మణ— వరలోకవీరుఁడౌ పరశురాముని నోర్చు, ఘనరాము మీరేమి వినగ [illegible]!
కుశు— బడుగుబాపని భంగపఱచు టబ్బురమౌనె, సిగ్గుచేటుగ మాకు చెప్పనేల?
లక్ష్మణ— గీ॥ త్రాహియనిభక్తి వేడుఁడా రామవిభుని, పరగ రక్షించు యుద్ధంబు వలదు వలదు
లవ— పాహియంచని రాముండువచ్చెనేని, హయమునిత్తుము మరిమాటలాడవలదు

రాముడు, లవకుశులు :—

శ్రీరా—సీ॥ శ్రీబాలకులజంప చెలగుపాపమటంచు, పలికిరి గురువులో బాలులార
కుశ— తాటకిఁ జంపుచో నాటికి యీబుద్ధి, కలుగకపోయెనో పలుకుమయ్య
లవ— అతికాయితోఁ బోరుచుని నీదుతమ్మునిఁ బంపుచో గురువు వచింపలేదె
శ్రీరా— ధరణీ విభుండౌట తండ్రిని మీకౌదు, తండ్రితో యుద్ధంబు తగునటయ్య
కుశ— ధరణివిభుండీవు తగలోకవిభుఁడు మాతండ్రి యాతని మేముదలతుమయ్య
శ్రీరా— ఎవ్వడు మీతండ్రి? ఎట్టిరూపమువాడు? ఎందుతానున్నాడు? ఎట్టివాడు
లవ— దేవుడాతఁడు నీలదేహముకలవాఁడు యెల్లెడనున్నాఁడు యెల్లనతఁడు
శ్రీరా— అతని పేరెయ్యది? అతడెప్పుడిటువచ్చు? అతనిగాంచెడువారలరయు నెవరు
కుశ— అన్ని పేర్లతనివె యతనిచేరఁగరాదు, యోగులు చూతురా యోగపురుషు
శ్రీరా— మీతల్లి యేసాధ్వి మీరిందునుండుట కరయ కారణమేమి యమరులార
లవ— సర్వలోకైక జనని మాజనని యింతు, చేరియుండఁగ హేతువు చెప్పరాదు
శ్రీరా— కనుల మిమ్ముఁగాంచ నేటికో కరుణగలిగె
కుశ — కరుణగాదది నీ చేతగానితనము॥

కుశుడు-గీ॥ మహిని మాతల్లి లోకైకమాతయేని, ఆమె సత్కీర్తి జగముల నలరునేని
జనని మాజానకీదేవి సాధ్వియేని, యితడు నీయశ్వము నమూర్ఛ సెనయుగాత॥

పాట

లవ, కుశులు—
వర సరోజలోచన రామా, రఘుకులాబ్ధి సురుచిరసోమా
రఘురామా, పరంధామా, అరిభీమా ॥వర॥ ధరణిజా మనోంబుజ కామా
సురపరావదళి రామా, దయగనుమా మదినుమా వరనామా ॥వర॥

Distributors :
CHAMRIA TALKIE DISTRIBUTORS,
BEZWADA.




యీస్టు ఇండియా ఫిలిం
కంపెనీవారి

# LAVA-KUSA
# లవ - కుశ

డైరెక్టరు : సి. పుల్లయ్య